# ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన – సూచనలు

PM Vishwakarma (ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన) పథకం ద్వారా అన్ని రంగాల వృత్తుల వారికి లబ్ధి చేకూర్చేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ/ వార్డు సచివాలయాలలోనూ మరియు కామన్ సర్వీస్ సెంటర్స్ (CSC(మీసేవ))లలోనూ PM Vishwakarma.gov.in వెబ్ సైట్లో లబ్ధిదారుల యొక్క దరఖాస్తులును ఆన్లైన్ చేయాల్సిందిగా తెలియజేయడమైనది.

**STEP 1:**

అన్ని గ్రామ పంచాయితీల సర్పంచ్‌ల చేత ప్రధాన మంత్రి విశ్వకర్మ పోర్టల్ ఆన్ బోర్డ్ (PM Vishwakarma.gov.in) లో సర్పంచ్‌ల యొక్క ఆధార్ నెంబర్ మరియు ఆధార్ కు లింక్ చేసి ఉన్న ఫోన్ నెంబర్ ను ఉపయోగించి OTP ద్వారా మరియు గ్రామ సర్పంచ్‌ల యొక్క బయోమెట్రిక్ ద్వారా యూజర్ ఐడీ మరియు పాస్వర్డ్ ను ఈ దిగువ లింక్ ద్వారా క్రియేట్ చేయాలి.

https://pmvishwakarma.gov.in/GPActivation

నోట్ : e-Gram SWARAJ మరియు PM Vishwakarma.gov.in (ప్రధాన మంత్రి విశ్వకర్మ పోర్టల్) లలో గ్రామ సర్పంచ్‌ల (ఆధార్ కార్డు) యొక్క పేర్లు మరియు వివరములు (ప్రొఫైల్) ఒకేలా ఉండేటట్లు సరిచేసి తదుపరి మాత్రమే గ్రామ సర్పంచ్‌ల యొక్క యూజర్ ఐడీ మరియు పాస్వర్డ్ ను క్రియేట్ చేయవలెను.

**STEP 2:**

తదుపరి గ్రామ పంచాయితీలలోనూ, గ్రామ సచివాలయాలలో మరియు కామన్ సర్వీస్ సెంటర్స్ (CSC(మీసేవ))లలోనూ వృత్తుల లబ్ధిదారుల యొక్క దరఖాస్తులను ఆన్లైన్ చేయాలి.

**STEP 3:**

ప్రధాన మంత్రి విశ్వకర్మ దరఖాస్తులను గ్రామ సర్పంచ్/ప్రధాన్ స్థాయిలో ధృవీకరించబడాలి, అర్హత ఆధారంగా మొదటి స్థాయి ధృవీకరణ ఆమోదించబడాలి లేదా తిరస్కరించాలి (వెరిఫై & అప్రూవ్ లేదా రిజెక్ట్ చేయాలి).

**శ్రీయుత కమీషనర్, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి , తాడేపల్లి వారి** ఆదేశములననుసరించి, గ్రామ సర్పంచులను(Onboard) త్వరగా చేర్చేందుకు పంచాయతీ కార్యదర్శులు మరియు సర్పంచ్‌లకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని మరియు పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్‌ల తో ప్రస్తుతం పెండింగ్ ఉన్న దరఖాస్తులును(మొదటి స్థాయి ధృవీకరణ) ఈరోజు లోగా వెరిఫై చేయించవలసినదిగా అందరూ DLPO లకు తెలియజేయడమైనది.

దీనికి సంబంధించిన ఏమైనా సాంకేతిక సమస్యలు, ఎదురయ్యే ప్రశ్నల నివృత్తి కోసం దయచేసి PM విశ్వకర్మ హెల్ప్ లైన్ pm-vishwakarma@dcmsme.gov.in లో మరియు టోల్ ఫ్రీ నెంబర్ 1800 2677777 ను సంప్రదించగలరు.

**నుండి:**

**శ్రీమతి కె.గీతా రాణి**

**సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు- నోడల్ ఆఫీసర్**

**పంచాయితీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి కార్యాలయం, తాడేపల్లి**